క్లుప్తంగా

రేపు నీటి సరఫరాకు అంతరాయం

భువనగిరిటౌన్ : భువనగిరి మండలంలోని అనంతారం వద్ద నీటి పైపులైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 14న పట్టణంలో మంచి నీటి సరాఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్ యాదవ్, సుర్వంగ శ్యామల వెంకటేశ్, బత్తిని సుధాకర్ గౌడ్‌లు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, మట్ట బాలకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు బత్తిని నరేష్ గౌడ్, జిట్టా అనిత అశోక్ రెడ్డి, ఎల్లంల నరసింహ యాదవ్, వంగాల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారుల రాస్తారోకో



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న చిరువ్యాపారులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్లు, గుడిసెలను తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై చిరువ్యాపారులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. చిరువ్యాపారులకు టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు. 40 ఏళ్లుగా దేవాలయం వద్ద భక్తులు కొనుగోలు చేసే వస్తువులను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న షెడ్లను సమాచారం ఇవ్వకుండా కూల్చివేడయం సరికాదన్నా రు. చిరువ్యాపారులకు న్యాయం చేయాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెలిదె ఎ ల్లయ్య, సత్తయ్య, చిరువ్యాపారులు పాల్గొన్నారు.

ఘనంగా లైబ్రేరియన్స్ డే



రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ లైబ్రేరియన్స్ డే నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, తెలుగుశాఖ అధ్యక్షుడు తండు క్రిష్ణ కౌండిన్య, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ చిన బాబు, డాక్టర్ సునీత, అనిత, డాక్టర్ కిషన్, రవీందర్, బ్రహ్మం, బసవయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

మోత్కూరు: మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, యాదాద్రి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్‌లు సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాష్ట్ర సభ్యుడు జిల్లా శంకర్‌లను హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశాలు జరగడం లేదని వారికి తెలిపారు. గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలిపారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో సోమవారం ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వస్తువుల అభిలాష్, ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచాలన్నారు. యూనివర్సిటీలకు వీసీలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, ఆకాష్, శివ, సాయి, నరేష్,రాజు,అశోక్, రజినీ,శ్రీవాణి,పూజ, రేవతి,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- గుంతలమయంగా మారి కంకరతేలిన పల్లె రహదారులు
- చిన్నపాటి వర్షం కురిసినా చెరువులను తలపిస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



గుంతలమయంగా అబ్దుల్లానగర్ - గౌస్‌కొండ రోడ్డు



జూలూరు-కప్రాయిపల్లి రోడ్డు దుస్థితి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారయ్యాయి. ఎన్నో ఏళ్లుగా రోడ్ల మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారులు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి. దీనికి తోడు రోడ్ల పక్కన ఉన్న పొలాల నుంచి నీరు రోడ్ల పైకి వచ్చి చేరుతుండడంతో చాలా చోట్ల బీటీ రోడ్లు కుంగి పాడైపోయాయి. దీంతో చినుకుపడితే చాలు రోడ్లు చెరువులను తలపిస్తు న్నాయి. ఈ రోడ్ల మీదుగా ప్రయాణం సాగించడానికి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్ల పరిస్థితి ఇలా..

ప్రధానంగా మండలంలోని జూలూరు నుంచి కప్రాయిపల్లి రోడ్డు అధ్వానంగా తయారైంది. జూలూరు శివారు, కప్రాయిపల్లి శివారులో పొలాల నుంచి నీరు రోడ్డుపైకి వచ్చి చేరుతుండడంతో రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి రోడ్డంతా బురద మయంగా మారడంతో ఈ మార్గంలో వెళ్లే ద్విచక్రవాహనదారులు జారి కింద పడుతున్న పరిస్థితి నెలకొంది. అలాగే ముక్తాపూర్ నుంచి అబ్దుల్లానగర్‌కు వెళ్లే రోడ్డులో అడుగడుగున గుంతలు ఏర్పడ్డాయి. గౌస్‌కొండ నుంచి పెద్దరావులపల్లి, పిలాయిపల్లి నుంచి పెద్దగూడెం, జూలూరు రోడ్డు కూడా కంకరతేలి అధ్వానంగా మారింది. ఇక పోచంపల్లి మెయిన్‌రోడ్డు నుంచి మోడల్‌స్కూల్‌కు వెళ్లే నారాయణగిరి రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారడంతో మోడల్‌స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్డంతా బురదమయంగా మారి నడవలేని పరిస్థితి ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



కప్రాయిపల్లి నుంచి జూలూరు వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు చేరి బురదమయంగా మారడంతో వాహనదారులు జారి కిందపడుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– గోదాసు శ్రీరాములు, కప్రాయిపల్లి

ఇబ్బందులు పడుతున్నాం



మెయిన్ రోడ్డు నుంచి మోడల్‌స్కూల్ వెళ్లే రోడ్డంతా గుంతలుగా మారింది. వర్షం వస్తే రోడ్డు చిత్తడిగా మారుతుంది. దీంతో మెయిన్ రోడ్డు నుంచి స్కూల్ వరకు నడుచుకుంటూ వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నాం. ఈ రోడ్డును ఎవరు పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

– జ్యోతి, విద్యార్థిని, మోడల్‌స్కూల్

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మోత్కూరు : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

రాజాపేట : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతోమంది తమ జీవితాలు చీకటి మయం చేసుకుంటున్నారన్నారు. నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా సరైన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గుర్రం పాండుతోపాటు అంగన్‌వాడీ టీచర్లు, భాగ్యలక్ష్మి, పార్వతి, భారతి, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

మోత్కూరు : యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభ జస్టిస్ అన్నారు. సోమవారం కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట రిజర్వాయర్ నింపి సాగు నీరందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గడ్డమీది పాండరి

గుండాల : గోదావరి జలాలతో నవాబ్‌పేట రిజర్వాయర్ నింపి గుండాల మండలానికి సాగు నీరందించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ నవాబ్‌పేట రిజర్వాయర్‌ను నింపడానికి పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. నీటి పారుదల శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే నవాబుపేట రిజర్వాయర్ అధికారులతో సమావేశం నిర్వహించి కాల్వలను, తూములను సర్వే చేయించి అసంపూర్తిగా మిగిలి పోయిన కాల్వలను తక్షణమే పూర్తి చేసి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కాల్వల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గడ్డమీది పాండరి, మండడి రామకృష్ణారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, అనంతుల రామచంద్రయ్య, హరిశ్చంద్ర, మాటూరు బాలరాజు, గుండు వెంకటనర్సు, మాజీ ఎంపీటీసీ మల్లయ్య పైళ్ల యాదిరెడ్డి, గడ్డం శ్రీకాంత్, కొమురయ్య, సత్యనారాయణ, అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయినగర్ కాలనీకి చెందిన కొణతం నరేందర్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, నర్సింహ, ఎండీ.సవీర్, కనకయ్య, నిమ్మల శ్రీనివాస్, రంగారెడ్డి, సైదులు, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జినుకల ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, రామిని రమేష్, మోటె రమేష్, సాల్వేరు లింగం, ఎండీ నాజర్, ఎండీ అక్రం, గురుకు శివ, కోట సుధాకర్, అజార్, మజీద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మోత్కూరు : చెక్కు అందజేస్తున్న నాయకులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని కాచారం గ్రామంలోని శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కల్యాణోత్సవం ముగింపు ఉత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక వేత్తగా ఆశ్రమ నిర్వాహకులు అంజయ్య స్వామి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

రాజాపేట : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్‌ఐ ఉపేందర్ యాదవ్ అన్నారు. మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో సోమవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీరస్వామి, మహిపాల్ రెడ్డి, సరోజ, ఎఎస్‌ఐ మైసయ్య, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా అంకెర్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా వర్రె వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎల్లంల మదార్, కార్యదర్శిగా వర్రె సోమయ్య, కోశాధికారిగా అంబటి నర్సయ్య, గౌరవ అధ్యక్షులుగా నల్ల లింగయ్య, వర్రె లింగయ్యలను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వర్రె మహేందర్, ఉపాధ్యక్షుడిగా ఎల్లంల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి నాగరాజు, కార్యదర్శిగా ఏనుగుల నరేష్, కోశాధికారిగా వర్రె లోకేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల కనకయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ మండల కమిటీ..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో యాదవ మహాసభ మండల కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన అయోధ్యయాదవ్, చిలుకల శ్రీనివాస్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు. యాదవ మహాసభ మండల కమిటీ అధ్యక్షుడిగా చినుకని మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఎర్రసాని సతీష్, గజ్జి పాండు, ఈడ్దుల మస్తాన్, జి.సత్యనారాయణ, డి.యాదయ్య, ఇస్తారి, ప్రధానకార్యదర్శులుగా మార్గం నర్సింహ, జి.వెంకటేష్, కార్యదర్శులుగా ఎర్రగోని శ్రీనివాస్, దంటిక శంకర్, మెండె మల్లేష్, పాపయ్య, బాల మల్లు, కోశాధికారిగా బక్కతట్ల యాదగిరిని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు.

దేశభక్తి చాటేందుకే తిరంగా యాత్ర



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

చౌటుప్పల్ : ప్రజల్లో దేశభక్తి చాటేందుకే దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర అన్నారు. హర్‌ఘర్ తిరంగా యాత్రలో భాగంగా సోమవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. గాంధీపార్క్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ హర్ ఘర్ తిరంగా యాత్రలో పాలొ నాలన్నారు. కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, మహిళామోర్చా మండల, మున్సిపల్ అధ్యక్షులు రేవళ్లి స్వప్న, ఊడుగు విజయలక్ష్మి, లక్ష్మి, నూనె మాధవి, రేఖ, తడక సురేఖ, కల్పన, గోశిక నీరజ, లాస్య, లక్ష్మి, కీర్తి, రమ్య, మౌనిక, సునిత పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

మోటకొండూర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిత్యం ప్రజల కోసం పోరాడే సీపీఐ నాయకులను ప్రజలు ఆదరించాలని కోరారు. అంతకు ముందు రెడ్డిగట్టు శేషయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, యానాల దామోదర్ రెడ్డి, రేగు సిద్ధయ్య, మాణిక్యం, బాలరాజు, పెంటారెడ్డి, రాధమ్మ, అశోక్ పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణ సాధించినందుకు హర్షం వ్యక్తం మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాంకుంట్ల బస్వయ్య, పెద్దల శ్రీను అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాకరి నర్సింగ్‌రావు, కొమ్ము లక్ష్మణ్, శాపాక భిక్షపతి, సిర్పంగి మహేశ్, ఏర్పుల రమేశ్, ఏర్పుల శివయ్య ఉన్నారు.

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఈర్లపల్లి మల్లయ్య, రిసెర్చ్‌స్కాలర్ నకిరేకంటి నాగరాజు కోరారు.



రామన్నపేట : మందకృష్ణ మాదిగకు మద్దతుగా నినాదాలు చేస్తున్న నాయకులు

సోమవారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం సుభాష్‌సెంటర్‌లో మందకృష్ణ మాదిగకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ నకిరేకంటి సతీష్, నల్ల స్వామి, కక్కిరేణి రవిందర్, గాదె శ్రీను, చినలచ్చి చంద్రయ్య, కక్కిరేణి పాపయ్య, కందాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

అడ్డగూడూరు : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన సోమవారం మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంబటి చిన్న యాదయ్య రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి కిందికి దిగుతుండగా ప్రమాదవాశాత్తు మోకు జారి కింద పడ్డాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దరఖాస్తుల ఆహ్వానం

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యయన కేంద్రంలో ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కేంద్ర కో ఆర్డినేటర్ టి.గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ బత్తిని రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 10వ తేదీ వరకు దరఖాస్తు పొందొచ్చని తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నగూడెంలో విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మల దశరథ తన పత్తి చేనులో గుంటుక తోలుతుండగా పక్క రైతు పొలంలోకి వెళ్లిన విద్యుత్ సర్వీస్ తీగలు ఎద్దుకు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ రూ. 80వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోత్కూరు : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజకీయ విద్యార్థుల పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును 100 ఫీట్లకు బదులుగా 80 ఫీట్లకే కుదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో నష్ట పోయిన గృహ యజమానులకు ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్ల పథకాల్లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

క్రీడా సామగ్రి బహూకరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దేవరపల్లి వీరారెడ్డి, బండారు శాంతకుమారి, తీగల రాంరెడ్డి, నవనీతమ్మల జ్ఞాపకార్థం సోమవారం క్రీడా సామగ్రి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు కర్నె శివకుమార్, ఉపాధ్యాయులు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాల 1991–92బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం టేబుల్స్, కార్పెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, పూర్వ విద్యార్థులు జక్కడి వెంకట్‌రెడ్డి, ఉప్పల శ్రీనివాస్, జక్కడి చంద్రారెడ్డి, కృష్ణ, ఇంద్రసేనారెడ్డి, ఫీరోజ్‌ద్దిన్, మహేశ్వరం పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మోత్కూరు/అడ్డగూడూరు : హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో మోత్కూరు మండలంలోని దాచారం గ్రామానికి చెందిన విద్యార్థులు, అడ్డగూడురు మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరాటే కోచ్ వేముల సైదులు సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

గిరిధర్ కుటుంబానికి న్యాయం చేయాలి

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో వీధి లైట్లు వేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన అయిలి గిరిధర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు సోమవారం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పోలీసులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు.

'సమగ్ర శిక్ష' ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



మృతి చెందిన ఉద్యోగుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : 'సమగ్ర శిక్ష 'ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. మండలంలోని మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో కేజీబీవీలో విధి నిర్వహణలో మృతి చెందిన మహిళ ఉద్యోగులకు సోమవారం నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారి మానసిక వేదనకు గురై సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హెల్త్ కార్డులు ఇచ్చి,విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మాపురం దళితుల పట్టాదార్ పాస్‌పుస్తకాల సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 87లో 15.06 ఎకరాల ప్రభుత్వ భూమిని 65 సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుని పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టాదారుల సాధన కమిటీ అధ్యక్షుడు బిచ్చాల మహేందర్, ప్రధాన కార్యదర్శి ముడుగుల రాజు, బండారి రామచందర్, చందుపట్ల మల్లేశ్, జనార్దన్, కొండల్, బండారి బాలనర్సింహ, బిచ్చాల మైసయ్య, బండారి క్రాంతి, రాంచందర్, జీవన్, బాల నర్సింహ, జహంగీర్, ప్రభాకర్, ఉప్పలయ్య, పరమేష్, కొండల్, మైసయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కొత్తగా 21రూట్లలో బస్సులు నడపాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో 21 కొత్త రూట్లలో బస్సులు నడపాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న రవాణా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆయన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని బస్‌స్టేషన్లలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆధునీకరించాలని కోరారు. ఇప్పటికే రద్దయిన బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని.. నారాయణపురం, నాంపల్లి మండల కేంద్రాల్లో నూతనంగా బస్‌స్టేషన్లు నిర్మించాలని ఆయ మంత్రిని కోరారు. కాగా ఎమ్మెల్యే వినతులకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.మునుగోడు నియోజకవర్గంలో బస్‌స్టేషన్లు, బస్సు సర్వీసులపై చర్చించారు. ఆయన వెంట అన్ని మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే ఆరోపణలు



పట్టాదారు పాస్ పుస్తకం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చూపుతూ మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు నాయకులు నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత ధర్మారెడ్డితో కలిసి తనపై ఆరోపణలు చేయిస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, మల్లాపురం మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్లాపురంలోని 425 సర్వే నంబర్‌లో నిజమైన పట్టాదారుల వద్ద 16 ఎకరాల భూమి కొనుగోలు చేసి పాస్ పుస్తకాలు పొందానని, ఎవరి భూములు ఆక్రమించలేదన్నారు. మల్లాపురంలోని 424 సర్వే నంబర్‌లో 50 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన అయేషాబేగం వద్ద కొండల్‌రెడ్డి భూములు కొనుగోలు చేసినట్లు ధర్మారెడ్డి చూపుతున్న ఆధారాలు సరైనవి కాదన్నారు. కొండల్‌రెడ్డి, అతని కుమారులకు ఎలాంటి పాస్ పుస్తకాలు లేవన్నారు. ఈ భూమి ధర్మారెడ్డికి వర్తించదని గతంలో పనిచేసిన తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ కూడా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అసలైన పట్టాదారు అయేషాబేగం నుంచి కర్రె వీరయ్య, ఎండీ ఖలీల్, ఉపేందర్‌రెడ్డితో కలిసి తాను అమ్మకం దస్తావేజు కింద 56 ఎకరాల భూమి కొనుగోలు చేశానన్నారు. భూమిపై హక్కులు లేకున్నా ధర్మారెడ్డి కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. ధర్మారెడ్డి కొనుగోలు చేసిన 128 ఎకరాల్లో 100 ఎకరాలు ప్రభుత్వ భూములేనని, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నల్లబోలు ఇండస్ట్రీస్‌ను సీజ్ చేయాలని కోరారు. ఆయన వెంట ఖలీల్ తదితరులు ఉన్నారు.

చేనేత పథకాలను కొనసాగించాలి

మోత్కూరు : గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. వినతి పత్రం అందజేసిన వారిలో చేనేత సంఘం నాయకులు గుండు అరుణ్, కూరపాటి భిక్షం, గుండు ఆనంద్, అంబదాస్, సతీష్, నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.